లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన 5న వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో అక్టోబర్ 5న లయన్స్ క్లబ్ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు అమలాకంటి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీ కైరా ఎమర్జెన్సీ, ట్రామా సెంటర్ సహకారంతో మోకాళ్లు, కీళ్లు, ఎముకలు, సయాటికా నొప్పులు, కీళ్ళవాతం, డయాబెటిక్ వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి అవరమైన మందులు అందించనున్నట్లు తెలిపారు. అలాగే స్త్రీల ప్రసూతి నిపుణులచే సమీక్ష, ఊభకాయం, అధిక బరువు, జనరల్ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు లేదా హెల్త్ కార్డును తీసుకురావాలని సూచించారు. ఈ శిబిరాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

కాలుష్యంపై మత్స్యకారుల కన్నెర్ర

-దిగొచ్చిన అధికార యంత్రాంగం
-డిసిఎం పవన్ హామీతో తాత్కాలిక విరమణ
-అక్టోబర్ 10లోగా పరిష్కరించాలని డెడ్‌లైన్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఫార్మా కంపెనీలు, ఇతర పారిశ్రామిక సంస్థల మూలంగా మత్స్య సంపద అంతరించి పోతోందని మత్స్యకారులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనోపాధిని కోల్పోతున్నామంటూ ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో మత్స్యకారులు గత రెండు రోజుల నుంచి ఆందోళన తీవ్రతరం చేశారు. ఫార్మా కంపెనీల కాలుష్యంతో తమ మనుగడకే ముప్పు ఏర్పడుతోందని గళమెత్తుతున్నారు. మత్స్యకారుల ఆందోళనతో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి మత్స్యకారుల సమక్షంలో బుధవారం చదివి వినిపించారు. దీంతో మత్స్యకారులు తాత్కాలికంగా ఆందోళనను విరమించినట్లు ప్రకటించారు. అక్టోబర్ 10వ తేదీలోగా సమస్యకు పరిష్కరించని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని మత్స్యకారులు హెచ్చరించారు.

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో మంగళవారం మొదలైన ఈ ఉద్యమం బుధవారం మూలపేట, పొన్నాడ, కోనపాపపేటలలో ఎక్కడికక్కడ మత్స్యకారులు రోడ్ల మీద తిష్ట వేశారు. వేలాదిమంది పాల్గొని రోడ్డుపై రాకపోకలను అడ్డుకుంటున్నారు. దీంతో కాకినాడ, తుని మధ్యలో ఉన్న బీచ్ రోడ్ ప్రస్తుతం పూర్తిగా స్తంభించిపోయింది. ఆందోళనకారులు రోడ్ల మీదే వంటావార్పు కార్యకలాపాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుని తీవ్రంగా తప్పుపట్టారు. దివిస్, అరబిందో లాంటి ఫార్మా కంపెనీల కారణంగా వాటి నుంచి వస్తున్న కాలుష్యం మూలంగా మత్స్య సంపద పూర్తిగా నాశనం అయిపోతుందని, వేటకు వెళ్ళినా ఒట్టి

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు(ఫైల్ ఫోటో)

చేతులతో వెనక్కి రావాల్సి వస్తుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీల కార్యకపాల్లో భాగంగా వాటి నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి వదిలేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమాళ్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపులైన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఫార్మా వ్యర్థాలు, రసాయనాలతో కూడిన విషపూరిత జలాలను సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నాయని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. దీంతో సంప్రదాయ మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మత్స్యకారుల ప్రధాన ఆరోపణ. అయితే ఈ ఆందోళన ఎప్పటికీ పూర్తవుతుంది. వారి సమస్యకు పరిష్కారం లభిస్తుందా లేదా...,ప్రభుత్వ స్పందిస్తుందా అనేది ప్రస్తుతానికి స్పష్టత లేదు.

డిప్యూటీ సిఎంపై పెరుగుతున్న ఒత్తిడి

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై మత్స్యకారులు రోజురోజుకీ ఒత్తిడి పెంచుతున్నారు. గత రెండు రోజులుగా తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ విషయంపై అధికారులు సైతం మల్లుగుల్లాలు పడ్డారు. పవన్‌కల్యాణ్ వచ్చి తమ సమస్యలను పరిష్కరించాల్సిందే అంటూ ఆందోళన కొనసాగించారు. వారిని శాంతిపజేయడం కోసం అధికారులు చర్చలు జరిపారు. వాస్తవానికి ఎన్నికల సమయంలో పవన్ ఇక్కడికి వచ్చి వారాహి మీటింగ్ పెట్టి కాలుష్య పరిశ్రమలను నిలిపివేస్తాం అంటూ హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి తాను బాధ్యత తీసుకుంటానని చెప్పి ఇప్పుడు తప్పించుకోవడం సరికాదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదంటూ మండిపడుతున్నారు. దీంతో అధికారులు నచ్చజెప్పే ప్రయత్నాలు సాగిస్తున్నా నసే మీరా అంటున్నారు. పవన్ రావాలి, తమ గోడు వినాలి, సమస్య పరిష్కరించాలి అంటూ నినాదాలు చేస్తున్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎస్‌పి దేవరాజ్ మనీష్ పాటిల్, కాకినాడ ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు ఆందోళనకారులతో చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయింది. తమ సమస్యలను పరిష్కరించాల్సిందే అంటూ పట్టు బట్టారు. కొన్ని హామీలు ఇచ్చినా మత్స్యకారులు సంతృప్తి చెందలేదు. తన సొంత నియోజకవర్గంలో వేలాది మంది రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న తరుణంలో డిసిఎం ఒత్తిడికి గురవుతున్నారని తెలుస్తోంది. వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండడమే కాకుండా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జ్వరంతోనే హాజరవుతున్నారని ఆయన కార్యాలయం రెండు రోజుల క్రితం ప్రకటించింది. మరోవైపు ఈ ఆందోళనపై ఆయన సిబ్బంది జిల్లా యంత్రాంగంతో చర్చలు జరుపుతున్నారు.

అధికారులు, స్థానికులతో కమిటీ

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులతో కమిటీ వేసి అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యల్నీ గుర్తించామని బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిసిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నానని, వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ కలెక్టర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇందులో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ కమిటీ మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను సిద్ధం చేస్తుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన ప్రకటించారు. ఇదే విషయాన్ని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి బుధవారం సాయంత్రం మత్స్యకార నాయకత్వంతో చర్చించారు. పవన్‌కల్యాణ్ ఇచ్చిన లేఖను మత్స్యకారుల మధ్య కలెక్టర్ చదివి వినిపించారు. దీంతో మత్స్యకారులు తమ ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, అక్టోబర్ 10వ తేదీలోగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోకపోతే మరోసారి ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరికలు జారీ చేశారు. తాత్కాలికంగా ఉద్యమం వాయిదా పడటంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

ప్రభుత్వం ఆదుకోవాలి

తీర ప్రాంత మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. గాడిమొగ గ్రామంలో రిలయన్స్ సంస్థ రేషన్ కార్డు ఉన్న ప్రతి మత్స్యకారుడుకు నెలకు రూ.11,500 నష్ట పరిహారం చెల్లిస్తుంది. ఉప్పాడ, అమీనాబాద్, కోనపాపపేట మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలి. ప్రమాదంలో మృతి చెందిన మత్స్యకారుడికి రూ. 50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ కల్పించాలి.

-చొక్కా సతీష్, మత్స్యకారుడు

జీవనోపాధిని కోల్పోతున్నాం

పరిశ్రమల ద్వారా సముద్రంలోకి విడుదల అవుతున్న వ్యర్థాలతో మత్స్య సంపద అంతరించిపోతుంది. జీవనోపాధి కోల్పోతున్నాం. కలుషిత జలాల ద్వారా పెరుగుతున్న చేపలు ప్రజలు తిన్నా అనారోగ్య పాలవుతారు. వేట తప్ప వేరే పని చేతకాని మాకు ప్రభుత్వం ముందుకు వచ్చి పరిశ్రమల ద్వారా వస్తున్న వ్యర్థాలను అరికట్టాలి.

-నక్క గోవిందు, మత్స్యకారుడు,ఉప్పాడ

దీక్ష శిబిరంలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పని గంటల పెంపుదల

కూటమి ప్రభుత్వ పతనానికి నాంది

ప్రజాశక్తి - కాకినాడ, ప్రత్తిపాడు, తుని

కార్మికులు, ఉద్యోగుల పని గంటల పెంపు నిర్ణయం కూటమి ప్రభుత్వ పతనానికి నాందిగా మారనుందని పలు కార్మిక సంఘాల నేతలు అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద పనిగంటల పెంచుతూ చేసిన తీర్మానాన్ని తక్షణం రద్దుచేయాలని, మహిళలచే రాత్రి వేళల్లో పనిచేయించడం మానుకోవాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన శిబిరాన్ని ప్రారంభం అయింది. ఈ శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి ప్రారంభించారు. ఈ శిబిరానికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్, ఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, రైతుకూలీ సంఘం నాయకులు వల్లూరి రాజబాబు, లిబరేషన్ నాయకులు నాగేశ్వరరావు, పౌరసంక్షేమ సంఘం నాయకులు దూసర్లపూడి రమణరాజు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు పాల్గొని మాట్లాడారు. మూడు షిప్టులు, రెండు షిప్టులుగా మారడంతో ప్రతీ ముగ్గురిలో ఒకరి ఉపాధి పోతుందని, నిరుద్యోగులకు ఉపాధి అనేది కలగా మారిపోతుందని విమర్శించారు. పగలే మహిళలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం రాత్రి వేళల్లో మహిళలతో పనిచేయించడం మానుకోవలన్నారు. 8 గంటల పని విధానం ఉన్నప్పుడే అనేక పరిశ్రమల్లో 12 గంటలు పని చేయించడం జరుగుతుందని, అధికారికంగా 12 గంటలు చేస్తే కార్మికులతో యజమాన్యాలు 14, 16 గంటలు పనిచేయించుకుని బానిసలుగా మారుస్తారని అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దుచేయకపోతే పోరాటాలకు కార్మికులు, ఉద్యోగులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు సూర్యారావు, కోలంక రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, దారపురెడ్డి క్రాంతి, పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగులు నాయుడు, దుర్గాప్రసాద్, రాజబాబు, రాజారావు, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపలు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు స్వామి, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ నాయకులు విజయ్‌కుమార్, తలుపులమ్మ, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, అంగన్‌వాడీ, రూరల్ పారిశ్రామిక కార్మికులు పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడులో పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్. డి.సత్యవేణి, అనంతలక్ష్మి పాల్గొన్నారు. తుని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్ష ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో కోటనందూరు, తుని మండలాల సిఐటియు కార్యదర్శులు ఎస్‌కె.పద్మ, నక్కెల్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు నాయకులు శ్రీకరుడు సాయి, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎం బాబురావు, కామేశ్వరి, అనిల్‌కుమార్. భవాని, అరుణ, లక్ష్మణ్, విజయ పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి అందరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కోసం అహర్నిశలు కృషి చేయాలని జెఎన్‌టియుకె ఉప కులపతి ప్రొఫెసర్ సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ అన్నారు. బుధవారం గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీస్ ఐకాన్ 2025 అవార్డు కార్యక్రమం విసి ఛాంబర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా అశాంతి నెలకొని ఉందన్నారు. ఇందుకు మనుషుల్లో మానవత్వం లోపించడమే ప్రధాన కారణమన్నారు. మానవత్వం మరిచిపోతే వినాశనం పెరిగిపోతుందని, తద్వారా అశాంతి నెలకొంటుందన్నారు. ప్రజలంతా శాంతి సమాధానంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పాటుపడిన వారిని గుర్తించి వారిని

మెమోంటోలతో సత్కరిస్తున్న విసి

సత్కరించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం కృషి చేసిన విశిష్ట వ్యక్తులు డాక్టర్ గీసాల శ్రీనివాస్, డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ, డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్ పండు, డాక్టర్ చవ్వకుల సూర్య నరేష్‌బాబు, గెడ్డం శివ, డాక్టర్ పాడిలం బెన్నబాబులను జ్ఞాపిక, ప్రశంసపత్రం, మెడల్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ తురగా సూర్యారావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - కాకినాడ

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలను వర్తింప చేయాలని సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో మంత్రి లోకేష్ చేసిన ప్రకటన ఆధారంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్, శానిటేషన్ వర్కర్స్‌కి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలన్నారు. జిఒ నెం 26 పేజీ 4లో పేరా జిలో ఉన్నట్లుగా శానిటేషన్ వర్కర్స్‌కి, గ్రామీణ ప్రాంతాలలో రూ.10 వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలు లోపు జీతం కలిగిన వారికి తల్లికి వందనం అమలు చేయవచ్చని ఉందన్నారు. దీనిపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాశారని గుర్తు చేశారు. అయితే కాకినాడ నగర పాలక సంస్థ అధికారులు వర్తించదని చెప్పారని, కలెక్టర్ సైతం రూ.12 వేలు లోపు జీతం కలిగిన వారికి తల్లికి వందనం వర్తిస్తుందని చెప్పారన్నారు. మంగళవారం శాసనమండలిలో మంత్రి లోకేష్ జీతంతో నిమిత్తం లేకుండా శానిటేషన్ వర్కర్స్‌కి తల్లికి వందనం,

మీడియాతో మాట్లాడతున్న వీరబాబు

సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్ విషయంలో మంత్రివర్గం చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారన్నారు. కావున మంత్రి లోకేష్ ప్రకటన ప్రకారం కలెక్టర్ జోక్యం చేసుకుని మున్సిపల్ అవుట్ సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్‌కి తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

సిఎంని కలిసిన ఎంఎల్‌ఎ సత్యప్రభ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న సత్యప్రభ

ముఖ్యమంత్రి చంద్రబాబును అమరావతిలో ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ కలసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు స్థానిక మీడియాకు ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. ఏలేశ్వరం నుంచి జె.అన్నవరం వరకు ఉన్న రహదారి అధ్వానంగా ఉందని, తక్షణమే రహదారి నిర్మాణానికి, అప్పన్నపాలెం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని ఆమె వెల్లడించారు.

రైల్వే కాలనీ వాసులకు అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై సామర్లకోట రైల్వే ఎంప్లాయిస్ కాలనీలో బుధవారం రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం, కాలనీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన ర్యాలీ చేపట్టారు.

పి-4 సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సెలెట్ రాజు ఆధ్వర్యంలో పి-4 సర్వేపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో బంగారు కుటుంబాలు వివరాలు నమోదు, భద్రత వినియోగం, సర్వేలోని లోటుపాట్లపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులకు రీసోర్స్‌పర్సన్‌గా నిరోష్‌కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ రణభేరికి ఎపిఆర్‌పిఎ మద్దతు

ప్రజాశక్తి - కాకినాడ

ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సమస్యలపై యుటిఎఫ్ నిర్వహిస్తున్న రణభేరికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ఎ.శాస్త్రి, కె.సత్తిరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా నేటికీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి దృష్టి సారించలేదన్నారు. పని గంటల పెంపు చట్టాన్ని తీసుకురావడం కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. కూటమి ప్రభుత్వ నిరంకుశ విధానాలను వెనుకకు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు.

అక్టోబర్ 2 వరకూ లోక కల్యాణ్ మేళాలు

ప్రజాశక్తి - సామర్లకోట

వీధి విక్రయదారుల కోసం నిర్వహిస్తున్న లోక కల్యాణ్ మేళాలు అక్టోబర్ 2 వరకూ నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ బి.ప్రియంవద చెప్పారు. బుధవారం స్థానిక మెప్మా కార్యాలయంలో లోక కల్యాణ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక కల్యాణ్ మేళా కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతుందన్నారు. ప్రతి యుఎల్‌బిలోనూ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో రూ.15 వేలు, రెండో విడతలో రూ.25 వేలు, మూడో విడతలో రూ.50 వేల వరకూ రుణాలు ఇస్తారన్నారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి డిజిటల్ లావాదేవీలను వినియోగించడం ద్వారా క్యాష్ బ్యాక్ లభిస్తుందని వివరించారు. బ్యాంక్ రుణాలను సకాలంలో చెల్లిస్తే మరింత సులభంగా రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. మెప్మా సిఎంఎం శ్రీసయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ శ్రీవిద్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ కెజె.రాజశేఖర్, మెప్మా డిపిఎం రవిశంకర్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన

ప్రజాశక్తి - కాకినాడ

రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని డిఆర్‌ఒ జె.వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, ఓటరు జాబితాల స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్, జాబితాలలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన ధరఖాస్తుల పరిష్కారం, బూత్ స్థాయి అధికారుల శిక్షణ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబిల స్పెషల్ ఇన్టెసీవ్ రివిజన్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. 2002లో నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటరు జాబితాల రిఫరెన్స్‌గా ప్రస్తుత ఎస్ఐఆర్ జరుగుతోందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల పేరు మార్పులు, లొకేషన్ మార్పులు, ఓటర్ల సంఖ్య గరిష్ట పరిమితి 1150గా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలకు లొకేషన్ మార్పులు, 275 కేంద్రాలకు పేర్లు మార్పులు, కొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, జిల్లాలో ప్రస్తుతం ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల సంఖ్య రేషనలైజేషన్ అనంతరం 1823కు పెరుగుతోందని తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టివి.సాంచీ, ఎస్.అప్పారావు, కె.ప్రసాదరావు, పి.శ్రీనివారావు, గదుల సాయిబాబు ఆర్.వెంకటేశ్వరరావు ఎవివిఎస్.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభం మార్పునకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 27వ వార్డు రాజీవ్ కాలనీలో ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభాన్ని తక్షణమే మార్చాలని జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ డిమాండ్ చేశారు. బుధవారం ఒరిగిపోతున్న స్తంభాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ట్రాన్స్‌కో డిఇతో మాట్లాడగా చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. పేద కుటుంబాలకు ప్రాణభయం తొలగించేందుకు వెంటనే స్తంభాన్ని మార్చాలని ఆయన కోరారు.

ఎరువుల షాపులు, సొసైటీల్లో తనిఖీ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో పలు ఎరువుల దుకాణాలు, సొసైటీల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు జి.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జె.లక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. నాణ్యత పరీక్ష కోసం నాలుగు శాంపిల్స్‌ను సేకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ డి.శ్రీను, సిఇఒ వీర్రాజు, ఎఇఒ చంద్రమౌళి పాల్గొన్నారు.

శిశువుకు తల్లిపాలు ప్రాముఖ్యం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక రైల్వేస్టేషన్ రోడ్లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తల్లి పాలు ప్రాముఖ్యతపై సూపర్‌వైజర్ మానసా దేవి అవగాహన కల్పించారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆదిత్యలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

ప్రజాశక్తి - గండేపల్లి, కాకినాడ

సూరంపాలెం ఆదిత్యలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

గండేపల్లి మండలంలోని సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రొ చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి ఎన్ఎస్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ విద్యార్థులు అంకితభావంతో సమాజ సేవ చేసేందుకు సిద్ధపడాలన్నారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ డి.కిషోర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు నాయకత్వం, క్రమ శిక్షణ, సమాజం పట్ల అంకితభావం అలవర్చుకుంటారని అన్నారు. అనంతరం ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు బి.రాంబాబు, డాక్టర్ ఐవి.వీరాంజనేయులు, ఎల్.పరిణయశ్రీ పాల్గొన్నారు. అలాగే కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డేని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సలహామండలి సభ్యులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి వ్యక్తిత్వ వికాసం, ఎన్ఎస్ఎస్ రోజువారి కార్యక్రమాలు, ప్రత్యేక శిబిర నిర్వహణపై వివరించారు. పోటీలలో విజేతలకు సంస్థ తరఫున ప్రశంసా పత్రాలను, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పైపులైన్ పనులకు శంకుస్థాన చేస్తున్న ఎంపిపి సునీత

తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని శాంతమూల గ్రామంలో రూ.28 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాంతమూల నుంచి మంజేరు వంతెన వరకు రూ.25 లక్షలు, పటవల గ్రామంలో పైపులైన్ నిమిత్తం మరో రూ.3 లక్షలను మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించినట్లు ఎంపిపి తెలిపారు ఈ పైపులైన్ నిర్మాణం ద్వారా పటవల గ్రామానికి అవసరమైన తాగునీరు సరఫరా అవుతుందన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు భజన సత్తిబాబు, మంజేరు డిసి వైస్ ఛైర్మన్ కొత్తూరు కాశీశ్వరుడు, నడింపల్లి వినోద్, దంగేటి అన్వేష్, వాసంశెట్టి గోవిందు, బోనం శ్రీనివాస్, గండుపల్లి శ్రీను, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ సుకీర్తి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇద్దరిపై ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ కేసు

ప్రజాశక్తి - సీతానగరం

కులం పేరుతో దూషించి, దాడి చేసిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులపై సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన మానుపాటి దుర్గాప్రసాద్ ఈ నెల 3న గ్రామంలో బూరలు వారి గుడి దగ్గర నిలబడి ఉండగా అదే గ్రామానికి చెందిన సిద్దా కోటేశ్, సూరి లక్ష్మణ్ గతంలో ఉన్న కక్షలతో దుర్గాప్రసాద్, ఆయన భార్యను కులం పేరుతో దూషించారు. విషయం తెలుసుకున్న దుర్గాప్రసాద్ భార్య, తల్లి అక్కడికి వచ్చి ఘర్షణను నివారించేందుకు ప్రయత్నించడగా వారిపై నిందితులు దాడి చేసినట్టు దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు.

గాజు సీసాతో దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామంలో ఒక వ్యక్తిపై గాజు సీసాతో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కొడవలి గ్రామానికి చెందిన బుర్ర రామచంద్ర పంచాయతీ కార్యాలయం వద్ద ఉండగా పాత కక్షల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన తాటిపర్తి అప్పారావు అతనిపై గాజు సీసాతో దాడి చేశాడు. ఈ దాడిలో రామచంద్ర తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సీతారామపురం బైపాస్‌లోని పెట్రోల్ బంక్ వద్ద రాజోలు నుంచి వస్తున్న డి.వెంకట దుర్గాప్రసాద్, తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ పెదవలసలకు చెందిన పి.వీరబాబు మోటారుసైకిళ్లపై కాకినాడ వైపు వెళ్తూ ఒకరికొకరు బలంగా ఢీ కొట్టుకున్నారు. అదే సమయంలో గాడిమొగ రోడ్డు నుంచి బైపాస్‌కి వస్తున్న బొలేరో వాహనం కిందికి ఒక బైక్ దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకూ బలమైన గాయాలయ్యాయి. గాయాలైన యువకులను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసును కోరంగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యుటిఎఫ్ రణభేరి జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కాజులూరు

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోఊసం గురువారం గుంటూరులో నిర్వహించే రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు భానుప్రకాష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో యుటిఎఫ్ నాయకులు పర్యటించారు. కాజులూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, యాప్‌ల వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు నిర్వహిస్తున్న రణభేరి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నున్నబోయిన గణేష్, నాయకులు సాపే శ్రీనివాస్, సుభాకర్‌కుమార్, కెవివి.సత్యనారాయణ, రాజరాజేశ్వరి, సుధీర్, పాండురంగారావు పాల్గొన్నారు.

ప్రొఫెసర్లతో ఆదిత్య యాజమాన్యం ప్రతినిధి

శాస్త్రవేత్తల జాబితాలో ఆదిత్య ప్రొఫెసర్లు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీకి చెందిన ఐదుగురు ప్రొఫెసర్లు ప్రపంచ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఎంపిక కావడం గర్వంగా ఉందని ప్రో.ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మక ఎల్సేవిర్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ రూపొందించిన ప్రపంచంలోని టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఆదిత్య ప్రొఫెసర్లు చోటు దక్కించుకున్నారని తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎలుమలై పివి, ప్రొఫెసర్ డాక్టర్ మహేష్‌కుమార్‌సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లం రామ్మోహన్‌రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రహ్మణ్యరంజిత్ పసుపులేటి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తాతబాబు అద్దేపల్లి ఈ ఘనత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంబి.శ్రీనివాస్, ఇతర అధ్యాపకులఉ అభినందనలు తెలిపారు.



మాజీ మంత్రి వేణుతో మాట్లాడుతున్న గిరిబాబు

పలువురిని కలిసిన గిరిబాబు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తాడేపల్లిలో జరిగిన వైసిపి సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పలువురిని మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజాను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నిర్మాణానికి చేస్తున్న కృషిని గిరిబాబు వారికి వివరించారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో త్వరలోనే యువజన అనుబంధ విభాగాల కమిటీలను పూర్తి చేయాలని గిరిబాబుకు యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా సూచించారు.

యానాం వార్తలు

డబ్ల్యుడితో చర్చిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్

ఆది ద్రావిడ డబ్ల్యుడితో ఎంఎల్ఎ సమావేశం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఆది ద్రావిడ వెల్ఫేర్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్ డైరెక్టర్ అర్జున్ రామకృష్ణన్‌తో స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా యానాంకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిఒ నెంబర్ 5లోని కొన్ని నిబంధనలు దళితుల సంక్షేమాలను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని, ఆ నిబంధనలను తక్షణమే తొలగించాలని కోరినట్లు ఎంఎల్ఎ స్థానిక మీడియాకు తెలిపారు. 25 ఏళ్ల క్రితం గృహ నిర్మాణం కోసం రూ.35వేలు లోన్ ఇచ్చారని, ఆ జిఒను రద్దు చేసి నూతన జిఒ విడుదల చేసి గృహ నిర్మాణం నిధులు కేటాయించాలన్నారు. ఇళ్ల పట్టా బదిలీ చేయడంలో అలసత్వం జరుగుతుందన్నారు. యానాం నుంచి పుదుచ్చేరిలో చదువుకోవడానికి వచ్చినవారికి దళితులతోపాటు ఇతర కులాల్లో ఉన్న పేదవారికి హాస్టల్లో సీట్లు కల్పించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యా రుణాలు విడుదల చేయాలన్నారు.

మూర్తిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

వివిఎస్.మూర్తికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణితశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అరిగెల వివిఎస్.మూర్తికి జెఎన్‌టియుకె గణితశాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 'ఎఫిసియెంట్ గ్రూప్ కీ మేనేజ్‌మెంట్ స్కీమ్స్ ఫర్ సెక్యూర్ ఎన్ క్రిప్షన్' అనే అంశంపై ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ మేథ మెటిక్స్ ప్రొఫెసర్ పి.వాసుదేవరెడ్డి పర్యవేక్షణలో అరిగెల మూర్తి జెఎన్‌టియుకెకి సమర్పించిన పరిశోధన పత్రానికి డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు.

పనుల ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న వాసంశెట్టి సత్యం

కల్యాణ మండపం నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి - కాజులూరు

ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న శెట్టిబలిజ కల్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తానని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్, కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు. బుధవారం మండలంలోని దుగ్గుదూరులో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు కల్యాణ మండపం వినియోగంలోకి తెచ్చేందుకు తగు చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి సత్యనారాయణ, కుడిపూడి గోవిందరావు, కాజులూరు డిసి లకాని కృష్ణచైతన్య, చందాల బాబి, దూడల శంకరనారాయణ, వనం వీరబ్రహ్మం, కట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి పాలనలో కాకినాడలోని ప్రభుత్వ భూములపై టిడిఆర్ బాండ్ల మంజూరు చేయించి దోచుకున్న వారిపై చర్యలు చేపట్టాలని ఎంఎల్ఎ వనమాడి కొండబాబు బుధవారం శాసనసభలో కోరారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. వైసిపి పాలనలో కాకినాడ నగరంలో ప్రభుత్వ భూములపై టిడిఆర్ బాండ్లు మంజూరు చేయించుకుని కార్పొరేషన్ సొమ్ములను దుర్వినియోగం చేశారని, టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం అధికారులను సస్పెండ్ చేయడం, బదిలీలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విజిలెన్స్ దర్యాప్తు చేయడం జరిగిందని, కానీ నేటికీ టిడిఆర్ బాండ్ల కుంభకోణం దోషులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

ఖాళీ యూరియా సంచులతో నిరసన

ప్రజాశక్తి - పిఠాపురం

యూరియా కొరతను నివారించాలంటూ ఎంపిటిసి సభ్యులు ఖాళీ యూరియా సంచులతో నిరసన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కన్నాబత్తుల కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఖాళీ యూరియా సంచులతో ఎంపిటిసిలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ లైసెన్స్ షాపుల పేరుతో యూరియా బ్లాక్ మార్కెట్‌కి తరలిపోతుందని, అధిక ధరలకు అమ్మకాలు సాగించి, రైతులను నిలువునా దోచుకుంటున్నారని, దళారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై మండల వ్యవసాయశాఖాధికారి వై.గంగాధర్ మాట్లాడుతూ మండలంలో 910 హెక్టార్లలో వరి, ఇతర పంటలు సాగుచేస్తున్నారని, ఇప్పటివరకు మండలానికి 1630 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ స్వప్న, జడ్‌పి వైస్ ఛైర్మన్ బి.అనుబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖాళీ సంచులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపిటిసిలు

జాతీయ రహదారిపై నిఘా

ప్రజాశక్తి - కాకినాడ

జాతీయ రహదారిపై పార్కింగ్ నిషేధంపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్‌పి జి.బిందుమాధవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ హైవే 16 మీద ఆగి ఉన్న వాహనాల వలన రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి విజయవాడకు చెందిన కెవై సొల్యూషన్స్ సంస్థతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ డెవలప్ చేయించి తద్వారా జాతీయ రహదారి 16 మీద ఏదైనా వెహికిల్ పార్కింగ్ చేస్తే వెంటనే అయిదుగురు పోలీస్ అధికారులకి సైరన్, ఎస్ఎంఎస్ ఫోన్ ద్వారా అలెర్ట్ చేయడం జరుగుతుందన్నారు. తద్వారా సదరు వాహనాన్ని హైవే మీద నుంచి పక్కకు పెట్టించడం జరుగుతుందన్నారు. సదరు వాహనాన్ని హైవే మీద నుంచి తీసే వరకు కూడా ఆ ప్రాంతంలో సైరన్ మోగుతూనే ఉంటుందన్నారు. ప్రస్తుతం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ పరిధిలో ట్రయిల్ రన్ చేయడం జరిగిందన్నారు. బుధవారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వెనుక నుంచి ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టి జరిగే ప్రమాదాలు నివారించడానికి పూర్తిగా ఉపయోగ పడుతుందన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

సచివాలయ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

డోర్ టూ డోర్ సర్వే నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ సచివాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పి.4 శిక్షణా కార్యక్రమంలో పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డోర్ టూ డోర్ సర్వే బాధ్యతల నుంచి విముక్తి కల్పించాలని, అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానెల్ కల్పించాలని, ఎఎస్ఎస్ రూల్స్ ప్రకారం ఇంక్రిమెంట్లు అమలు చేయాలని, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అందరికీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యతోనే సమాజ పురోగతి సాధ్యం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యతోనే సమాజ పురోగతి సాధ్యం అవుతుందని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. బుధవారం మండలంలోని కుయ్యేరు జడ్‌పి హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. విద్యను మించిన సంపద మరొకటి లేదని, విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమని అన్నారు. హైస్కూల్ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులు, దాతలు, గ్రామస్తులు హైస్కూల్ పురోభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని ప్రశంసించారు. హైస్కూల్ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీర రాఘవయ్య, కరణం, మాగాపు రాంబాబు, ప్రసాద్‌రావు కషిని అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు డాక్టర్ బాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, నందికోళ్ల శ్రీనివాస్, చోడిశెట్టి కాశి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా చర్యలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని డిపిఒ రవికుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన గ్రామంలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ తీరుపై ఆరా తీశారు. ట్రాక్టర్లతో పాటు ట్రై సైకిల్‌ను గ్రామంలో తిప్పాలని ఆదేశించారు. ట్రై సైకిళ్లకు మరమ్మతులు చేపట్టి పనిలో పెట్టాలని అన్నారు. అనంతరం వర్మీ కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస్, గ్రామ కార్య దర్శి ఫణీంద్రకుమార్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ

O.S.No.41/2025

Between:-

శ్రీ సిద్ధి వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగోలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ ...వాది

మరియు

మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు ...ప్రతివాదులు

టు.3వ ప్రతివాది మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలీస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగోలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితి, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.08-10-2025 సం॥రం. తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ

I.A.No.15/2025 in O.S.No.41/2025

Between:-

శ్రీ సిద్ధి వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగోలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ ...పిటిషనర్/ప్రతివాది

మరియు

మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు.3వ రెస్పాండెంటు మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలీస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగోలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితి, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.08-10-2025 సం॥రం. తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

కొనసాగుతున్న వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాజులూరు మండలంలోని దుగ్గుదురు, గొల్లపాలెం పిహెచ్‌సిల పరిధిలోని కోలంక, తర్లంపూడి గ్రామాల్లో వైద్య శిబిరాలు బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయా పిహెచ్‌సిల వైద్యులు సౌజన్య, సుప్రియ, శ్రేయ, స్వాతి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరాల బాలరాజు, కోటిపల్లి డిసి దాట్ల విజయగోపాలరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు. **గొల్లప్రోలు** మండలంలోని కొడవలి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సునీతమెర్సి, జిజిహెచ్ జనరల్ మెడిసిన్ వైద్యులు ధీరజ్‌కుమార్ వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గొడ్డటిపాలెంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గోన అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో స్థానిక పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఆఫ్రోజ్, కాకినాడ జిజిహెచ్ వైద్యులు డాక్టర్ సుస్మితరావు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి త్రిపురశంకర, కూటమి పార్టీల నాయకులు ఆంజనేయులు, భోగిరెడ్డి గంగాధర్, నక్క బ్రహ్మాజీ, కడియాల సత్యనారాయణ, గంజా రాంబాబు, చోడబత్తుల మణికంఠ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం వెలవెలబోయింది. తొలుత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అయితే ఈ సదస్సులో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు హాజరుకావాల్సివుంది. అనివార్య కారణాలతో ఆయన రాకపోవడం, ఎంపిపి రాయుడు సునీతకు సమాచారం లేకపోవడంతో అమె కూడా హాజరు కాలేదు. దీంతో ఈ కార్యక్రమం మమా అన్నట్లు సాగిపోయింది. వైద్య శిబిరానికి సైతం ప్రజలు హాజరుకాకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని కొండపల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉష, సర్పంచ్ చక్రరావు, ఎంపిటిసి సభ్యులు దుర్గారావు, నాయకులు దొరబాబు, శ్రీకాకుళం రాజా, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎం, వివిపాట్స్ భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఉన్న ఇవిఎం గోదామును రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఇవిఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవిఎం, వివిపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఇవిఎంల గోదామును పరిశీలించి నివేదికను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో జెసి వెంట డిఆర్ఒ జె.వెంకటరావు, జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి సుబ్బారావు, అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.34/2024, O.S.27/2024

Between:-

Sudha Satyanarayana ...DHR

And

Pithani Nagaraju ...JDR

యీ నెంబరు DHR ,JDR పైన దావా చేసి డిక్రిపొందియున్నారు. సదరు JDR కు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్థిని వేలమునకు తీసుకొచ్చియున్నాడు. సదరు ది.10-10-2025న ఉదయం 10.30 గం॥లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట వేలం జరుగును. సదరు వేలం పాటలో పాల్గొని పాట పాడుకోదలచిన వారు వాయిదా తేదీన ఉదయం శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై పాటపాడుకొనవచ్చును. మిగత వివరములకు కొరకు నజరత్ ఆఫీసు నందు అడిగి తెలిసుకోవలెను.

Schedule

Dr.B.R.A.Konaseema Dist, Erstwhile East Godavari Dist, Mummidivaram Sub-Regestry Mummidivaram Mandal, Mummidivaram Nagara Panchayat, Mummidivaram Village Area, zy.dry in R.S.No.355/1 an extent of Ac.0.05 Cents out of AC.1.03 Cents is bounded by.

East : Compound wall of Bhashyam School 53 Ft
South : 20 Ft Width Road 41Ft
West : Site of Gubbala Venkateswara Rao 53Ft
North : Site of Gubbala Venkateswara Rao 41.3 Ft

The above property is with all easimentary rights, passage rights etc ..Therein.
D.H.R: Value Rs.10,00,000/-
Amin Value Rs. 25,00,000/-

శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు

నందెపు చిన వెంకటేశ్వరరావు
ముమ్మిడివరం — అడ్వకేట్, అమలాపురం
ది.24-09-2025 — సెల్.9885464893

'పరిశుభ్రతా కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలి'

ప్రజాశక్తి - కాకినాడ

ఈనెల 25న ఉదయం 8 గంటలకు ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్ పరిశుభ్రత కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో, స్థానిక పరిశుభ్రత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాధ్యతాయుతమైన అలవాట్లను అలవర్చు కోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి, వ్యర్థాలను వేరు చేయండి, ఇంట్లో కంపోస్ట్ చేయండి, పారిశుధ్య కార్మికులకు మద్దతు ఇవ్వండి, పారిశుధ్యకార్మికుల కష్టాన్ని గుర్తించి, వారిని అభినందించాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛతా హీ సేవా పోర్టల్, అన్ని ప్రజా మాధ్యమాలలో అన్ని కార్యక్రమ వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని అందరు అధికారులు వారి శాఖ సిబ్బంది గురువారం ఉదయం 8 గంటలకు పరిశుభ్రత కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు.

జగన్‌ను కలిసిన ముదునూరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌ను నర్సాపురం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని జగన్ స్వగృహంలో కలిసి నియోజకవర్గంలో పరిస్థితులను వివరించినట్లు స్థానిక మీడియాకు ఆయన తెలిపారు. పార్టీని బలోపేతం చేసేలా కష్టపడి పని చేయాలని జగన్ సూచించారని ఆయన తెలిపారు.

వేలం ప్రకటన

In the Court of the 1st Addl. Senior Civil Judge, Rajamahendravaram

E.P. No. 69/2016
O.S. No. 106/2016

Between:

Akella Srinivasa Rao, S/o. Venkata Sastry (late), Hindu, aged 57 years, resident of D.No. 16-2-2/F, Flat No.401, Sai Valaya Kiran Apartments, L.B.Sastry Street, Sriram Nagar, Rajamahendravaram, Rajamahendravaram JCJ. *..DHr*

AND

1. Mallidi Leelavathi, W/o. M.V.Rama Reddy (late), Hindu, aged 39 years, resident of H.No. 10-1/18, High School Road, Kutukuluru, Ramachandrapuram JCJ.

2. Mallidi Naga Sivani, D/o. M.V.Rama Reddy (late), Hindu, aged 21 years, H.No. 10-1/18, High School Road, Kutukuluru, Ramachandrapuram JCJ. *...1, 2 JDrs*

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది. 08-10-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరములు

East Godavari District, Rayavaram Mandal, Ramachandrapuram Sub - Registry, VEdurupaka, Rayavaram Village, Block No.7, D.No. 7-198 on Eastern side of tiled house of vacant site is an extent of 315.1/4 sq.yards undivided and unspecified square yards of vacant site and bounded by:

EAST: Panchayath Lavatories - 69.06. **WEST:** Tiled house of Padala Satyanarayana - 60.00. **NORTH:** Panta Bodhi - 41.00. **SOUTH:** Common path way - 41.00.

Within the above boundaries an extent of 315.1/4 square yards undivided and unspecified square yards of site with all easementary rights.

DHr విలువ: రూ. 80,000-00
అమీనా విలువ: రూ. 5,25,000-00
మార్కెట్ విలువ: రూ. 3,78,600-00
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం
అడ్వకేట్, అజంతా హోటల్ దగ్గర
మెయిన్‌రోడ్డు, కోటగుమ్మం
రాజమండ్రి, సెల్: 9700845909

వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో

E.P. No. 112/2022 in O.S. No. 739/2020

Between:

నందికోళ్ల రాంబాబు *...DHr*

AND

కోసూరి వెంకట సోభనాద్రిచార్యులు *...JDr*

పై నెంబరు అమలు గ్రంథములో DHr కి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టు వారి యిస్తిహారు షరతులకు లోబడి ది. 06-10-2025 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ నుండి వేలం కాబడును. ఆసక్తి గలవారు పై కోర్టు వారి ఎదుట హాజరయి పాడుకొనవచ్చును. వివరముల కొరకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

అయిటం నెం-1: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతీ ఏరియా, కుయ్యేరు గ్రామం, 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు దక్షిణం వైపు భాగంకు హద్దులు.

తూర్పు: 33'-00 అడుగులు - నందికోళ్ల శ్రీను గారి తాలూకు యింటి గోడ. **పడమర:** 33'-00 అడుగులు - 2వ ప్రతి కొంత మేర, 3 అడుగుల రోడ్డు కొంత మేర. **ఉత్తరం:** 38'-00 అడుగులు - బి మార్కుగల గల యింటి వాటా. **దక్షిణం:** 38'-00 అడుగులు - వేణుగోపాలస్వామి గుడి గోడ.

సదరు హద్దులు మధ్యస్తమైన 139.33 చ॥గ॥ లేక 117.04 మీటర్లులో గల బంగ్లా యిల్లు, యావత్తు యాజిమెంటు హక్కులు, తలుపుతు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు వగైరాలతో...

అయిటం నెం-2: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతి ఏరియా, కుయ్యేరు గ్రామం తాలూకు 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు పడమర వైపు భాగంకు హద్దులు.

తూర్పు: 13'-00 అడుగులు - బి మార్కు షేరు కొంత, 2వ ప్రతి తాలూకు డాబా యింటి పార్టు. **పడమర:** 13'-00 అడుగులు - పంచాయతి ఆర్‌సిసి సిమెంటు రోడ్డు. **ఉత్తరం:** 17'-00 అడుగులు - 3 అడుగుల జాయింటు దారి మార్గం. **దక్షిణం:** 17'-00 అడుగులు - కమ్యూనిటీ హాలు.

సదరు హద్దులు మధ్యస్థమైన 24.55 చ॥గ॥ లేక 20.62 మీటర్లు స్థలం, ఆర్‌సిసి డాబాలో భాగం, తలుపులు, ద్వార బంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు, యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

DHr Value: Rs. 10,00,000/-
Amin Value: Rs. 11,14,640/-
JDr Value: not given

ఆర్.ఎస్.కృష్ణారావు
పి.శ్రీనివాసరావు
కాకినాడ — అడ్వకేట్లు, కాకినాడ
22-9-25 — సెల్: 8008512207

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P.No.12/2025 in O.S.No.682/2018

Between:
1) Choday Ratnarani
2) Choday Pramila (Plaintiffs 1 & 2 rep. by GPA holder 3rd Plaintiff i.e., Choday Apparao)
3) Choday Apparao
4) Choday Venkata Ratnam (died)
5) Choday Apparao
Proposed 5th Petitioner is the legal heir of deceased 4th Petitioner...Petitioners/Plaintiffs

and

1) Kota Naga Kumar (died)
2) Kota Karthik
3) Kota Swetha
(Defendants 2 & 3 are legal heirs of deceased 1st defendant as per orders in I.A.No.233/2022, dt. 19-12-2022)
...Respondents/Defendants

To: Respondents/Defendants:
1) Kota Naga Kumar (Late)
2) Kota Karthik, S/o. (Late) Naga Kumar, Lecturer, C/o. The Principal, Koneru Lakshmaiah Engineering College, Vijayawada
3) Kota Swetha, D/o. (Late) Naga Kumar, Employee, C/o. Kota Karthik, R/o. Flat No.D-3, 3rd Floor, Ratnanjali Towers, Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో F.D.P.No.12/2025లో 2 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.07-10-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P.No.12/2025, I.A.No.260/2025 in O.S.No.682/2018

Between:
1) Choday Ratnarani
2) Choday Pramila (Plaintiffs 1 & 2 rep. by GPA holder 3rd Plaintiff i.e., Choday Apparao)
3) Choday Apparao
4) Choday Venkata Ratnam (died)
5) Choday Apparao
Proposed 5th Petitioner is the legal heir of deceased 4th Petitioner...Petitioners/Plaintiffs

and

1) Kota Naga Kumar (died)
2) Kota Karthik
3) Kota Swetha
(Defendants 2 & 3 are legal heirs of deceased 1st defendant as per orders in I.A.No.233/2022, dt. 19-12-2022)
...Respondents/Defendants

To: Respondents/Defendants:
1) Kota Naga Kumar (Late)
2) Kota Karthik, S/o. (Late) Naga Kumar, Lecturer, C/o. The Principal, Koneru Lakshmaiah Engineering College, Vijayawada
3) Kota Swetha, D/o. (Late) Naga Kumar, Employee, C/o. Kota Karthik, R/o. Flat No. D-3, 3rd Floor, Ratnanjali Towers, Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు దావా గ్రంథంలో I.A.No.260/2025గా గల L.R. Petitionలో 2 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.07-10-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ కాకనాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P.No.84 of 2025

(PETITION FILED UNDER THE GUARDIAN AND WARDS ACT 1890 FOR MINOR PULLA MOKSHAGNA)

Between:-

పుల్లా లక్ష్మి నాగ ప్రసన్న,భర్త.పుల్లా మణికంఠ, తండ్రి. సొంద్రు కాశి విశ్వేశ్వరరావు, వయస్సు 30సం॥లు, గృహిణి,డోర్‌నెం. 3-283/1, నియర్ రామాలయం, సర్పవరం గ్రామం, కాకినాడ రూరల్ మండల్, కాకినాడ ...పిటీషనర్

మరియు

నిల్ ...రెస్పాండెంట్లు

పై నెంబర్ కేసులో పిటిషనర్ గారి కుమారై పుల్లా మోక్షజ్ఞ మైనర్ అయినందున పిటిషనర్ గార్డియన్ అయ్యి ఉండి సదరు మైనరు యొక్క చదువు మరియు ఇతర ఖర్చులు నిమిత్తం మైనర్ పేరున గల దిగువ షెడ్యూల్ ఆస్తిని అమ్ముట కొరకు పై కోర్టు లో పర్మిషన్ కొరకు పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థి విక్రయం గురించి ఎవ్వరికైనను ఏ విధమైన ఆక్షేపణలు ఉన్నయెడల ది.23-10-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగ తెలియజే యడమైనది.

షెడ్యూలు పూర్వం తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రారులో చేరిన సర్పవరం గ్రామ పంచాయితీకి చెందిన, సర్పవరం గ్రామం తాలూకు, సర్వేనెం. 28రులో గల చ.గ.65 లు లేక 54.6 చ.మీ.లు నివేశ స్థలము అందుల డోరునెం. 3-283/2 రు గల ఆర్.సి.సి.రూఫ్ డాబా ఇంటికి కొలతలు హద్దులు వివరం.

తూర్పు : అ17అం0లు లేక 5.18మీ వీరంరెడ్డి కనకలక్ష్మి గారి మేడ భవంతి, **పడమర :** అ17 అం0 లు లేక 5.18మీ పంతం వీరబాబు గారి చర్చి, **ఉత్తరం :** అ34 అం3లు లేక 10.44 మీ రాజవీధిలోనికి పోవుటకు అ.5 లు వెడల్పు గల దారి మార్గము, **దక్షిణం :** అ34 అం 3 లు లేక 10.44 మీ పంతం వీరబాబు గారి తాలూకు వృద్ధుల ఆశ్రమం

సదరు హద్దులు కొలతలు మధ్యస్థమయిన చ.గ.65లు లేక 54.6 చ.మీ.లు నివేశన స్థలము అందుల ఆర్.సి.సి. రూఫ్ డాబాయిల్లు సమస్త యిజిమెంటు హక్కులుతో సర్వం సహా

నరహరిశెట్టి రవికృష్ణ
దూళ్ల మల్లేశ్వరరావు, అడ్వకేట్స్,
డోర్‌నెం. 35-4-1,దేవాలయం వీధి
కాకినాడ,సెల్.9010177599